www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 97 | హైదరాబాద్ | బుధవారం | 25-06-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు

## హరీశ్ రావు సవాల్


**తెలంగాణ ప్రభుత్వ రైతు భరోసా సంబరాలపై హరీశ్ రావు తీవ్ర విమర్శ**

రైతులకు కష్టాలు మిగిల్చి ఉత్సవాలు చేసుకుంటున్నారని మండిపాటు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 11 సార్లు రైతుబంధు ఇచ్చిందని గుర్తు చేసిన హరీశ్

రూ.80 వేల కోట్లు పంపిణీ చేసినా ఏనాడూ సంబరాలు చేసుకోలేదని వెల్లడి

**గోదావరి-బనకచర్ల అంశంపై ప్రభుత్వ పెద్దలకు అవగాహన లేదని ఎద్దేవా**



2

# రాష్ట్రం దివాలా తీస్తే..

## ఆ ముగ్గురూ సంపన్నులెలా అయ్యారు

- ఆ ముగ్గురు కోటీశ్వరులు ఎలా అయ్యారని ప్రశ్న
- రైతులకే తమ ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యమన్న సీఎం రేవంత్
- గత కేసీఆర్ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ధ్యేయమని ప్రకటన
- పదేళ్ల బీఆర్ఎస్, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్న ముఖ్యమంత్రి

2



## విరివిగా.. విదేశీ మద్యం

- ఏటా రూ.500 కోట్ల మేర నష్టపోతున్న ఆబ్కారీ శాఖ
- విమానాలు, రైళ్లు, రోడ్డు మార్గాల్లో రాష్ట్రంలోకి..
- ఎక్కువగా ఢిల్లీ, గోవా, హరియాణాల నుంచే..
- విదేశాల నుంచి దర్జాగా తెచ్చుకుంటున్న
- మందుబాబులు ఎక్కడ పార్టీలు జరిగినా
- పెద్దఎత్తున దొరుకుతున్న ఎన్‌డీపీఎల్
- ఆదాయం కోసం బీర్లు, విస్కీ ధరలు పెంచుతున్న ప్రభుత్వం
- మద్యం అక్రమ దిగుమతిపై మాత్రం చోద్యం

2



# సర్వేయర్ హత్యలో భార్య పాత్రపై విస్తుపోయే నిజాలు

- జోగులాంబ గద్వాల జిల్లా సర్వేయర్ తేజేశ్వర్ హత్యోదంతం
- భార్య ఐశ్వర్య, ఆమె ప్రియుడు బ్యాంకు మేనేజర్ తిరుమలరావు ప్రధాన సూత్రధారులు
- భర్త బైక్‌కు జీపీఎస్ అమర్చి, కదలికలను హంతకులకు చేరవేసిన ఐశ్వర్య
- రూ.75 వేలు సుపారీ ఇచ్చి హత్య చేయించిన ప్రియుడు
- ఐదుసార్లు తప్పించుకున్న తేజేశ్వర్, ఆరో ప్రయత్నంలో హత్య
- ఐశ్వర్య, ఆమె తల్లి, ప్రియుడు సహా మొత్తం 8 మంది అరెస్ట్

2



# ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాలతో చేశారు?

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు ఈటల వాంగ్మూలం
- ప్రభాకర్ రావు ఎవరి ఆదేశాలతో ట్యాపింగ్ చేశారో చెప్పాలన్న ఈటల
- హుజూరాబాద్, గజ్వేల్, మునుగోడు ఎన్నికల్లో తన ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపణ
- ప్రభాకర్ రావు నియామకం నిబంధనలకు విరుద్ధమని వ్యాఖ్య
- కాళేశ్వరం, ట్యాపింగ్ నివేదికలు బయటపెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్

2



## సంక్షేమ కార్యక్రమాలకు రూ.95,351 కోట్లు ఖర్చు

- 70 లక్షల మంది రైతులకు 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు
- రైతులకు మద్దతు ధర ఇచ్చింది కాంగ్రెస్ అన్న భట్టి
- కాంగ్రెస్ అంటే వ్యవసాయమని డిప్యూటీ సీఎం వ్యాఖ్య
- రైతు భరోసా విజయోత్సవ సభలో ప్రసంగించిన భట్టి

5



చంద్రబాబును చర్చకు పిలవడం

## మన దురదృష్టకరం..



5

- కృష్ణ నీళ్ళు ఇప్పటికే ఆంధ్రరాష్ట్రం దోచుకుంది
- గోదావరి విషయంలో కూడా ఇదే జరిగే పరిస్థితి కనిపిస్తుంది
- చంద్రబాబును చర్చకు పిలవడం మన దురదృష్టకరం : జగదీష్ రెడ్డి



## సర్వేయర్ హత్యలో భార్య పాత్రపై విస్తుపోయే నిజాలు

- జోగులాంబ గద్వాల జిల్లా సర్వేయర్ తేజేశ్వర్ హత్యోదంతం
- భార్య ఐశ్వర్య, ఆమె ప్రియుడు బ్యాంకు మేనేజర్ తిరుమలరావు ప్రధాన సూత్రధారులు
- భర్త బైక్‌కు జీపీఎస్ అమర్చి, కదలికలను హంతకులకు చేరవేసిన ఐశ్వర్య
- రూ.75 వేలు సుపారీ ఇచ్చి హత్య చేయించిన ప్రియుడు
- ఐదుసార్లు తప్పించుకున్న తేజేశ్వర్, ఆరో ప్రయత్నంలో హత్య
- ఐశ్వర్య, ఆమె తల్లి, ప్రియుడు సహా మొత్తం 8 మంది అరెస్ట్

సిద్దిపేట పవర్, హైదరాబాద్:

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించిన ప్రైవేటు సర్వేయర్ సజ్జ తేజేశ్వర్ హత్య కేసులో పోలీసులు విస్తుపోయే నిజాలను వెలుగులోకి తెచ్చారు. కట్టుకున్న భార్య ఐశ్వర్యనే తన ప్రియుడు, బ్యాంకు మేనేజర్ అయిన తిరుమలరావుతో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ హత్య వెనుక సుదీర్ఘమైన కుట్ర, పలు విఫలయత్నాలు ఉన్నాయని తెలియడం గమనార్హం.

**ప్రియుడితో సంబంధం, భర్త అడ్డుతొలగించుకునే పన్నాగం**

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఐశ్వర్యకు తేజేశ్వర్‌తో వివాహం జరగకముందు నుంచే తిరుమలరావు అనే బ్యాంకు మేనేజర్‌తో పరిచయం ఉంది. తిరుమలరావుకు అప్పటికే వివాహమైంది, కానీ సంతానం లేదు. ఈ క్రమంలో ఐశ్వర్యను పెళ్లి చేసుకుంటానని అతను తన భార్యను కోరగా, ఆమె నిరాకరించింది. మరోవైపు, తేజేశ్వర్‌తో ఐశ్వర్య నిశ్చితార్థం కూడా ఒకసారి రద్దయింది. అయినప్పటికీ, ఐశ్వర్య ఇటు తేజేశ్వర్‌తో, అటు తిరుమలరావుతో ఫోన్‌లో మాట్లాడుతూ ప్రేమాయణాన్ని కొనసాగించింది. ఐశ్వర్య చెప్పిన మాయమాటలు నమ్మిన తేజేశ్వర్, తన కుటుంబ సభ్యులను కూడా ఎదిరించి ఆమెను వివాహం చేసుకున్నాడు. అయితే, పెళ్లి తర్వాత కూడా ఐశ్వర్య తన ప్రియుడు తిరుమలరావుతో సంబంధాన్ని కొనసాగించింది. ఎలాగైనా భర్త తేజేశ్వర్‌ను అడ్డు తొలగించుకుని, అతని వద్దకు వచ్చేస్తానని తిరుమలరావుకు మాటిచ్చింది. దీంతో, తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు తిరుమలరావు పథకం రచించాడు. ఇందుకోసం కొందరికి రూ.75,000 సుపారీగా ఇచ్చి ఒప్పందం కుదుర్చుకున్నాడు.

**జీపీఎస్ ట్రాకర్‌తో నిఘా, ఐదుసార్లు విఫలయత్నం**

తేజేశ్వర్ కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఐశ్వర్య అతని ద్విచక్ర వాహనానికి రహస్యంగా జీపీఎస్ ట్రాకర్‌ను అమర్చింది. ఆ సమాచారాన్ని సుపారీ తీసుకున్న హంతకుల ముఠాకు చేరవేసేది. ఈ క్రమంలో హంతకులు తేజేశ్వర్‌ను చంపేందుకు ఐదుసార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. ప్రతిసారీ అతను చాకచక్యంగా తప్పించుకున్నాడు.

**ఆరోసారి పక్కా ప్లాన్‌తో హత్య**

అయితే, ఆరోసారి హంతకులు పక్కా ప్రణాళికతో తేజేశ్వర్‌ను అంతమొందించారు. తేజేశ్వర్ ప్రైవేటు సర్వేయర్ కావడంతో, భూమి సర్వే చేయించాలనే నెపంతో హంతకులు అతన్ని సంప్రదించారు. వారి మాటలు నమ్మిన తేజేశ్వర్, వారితో పాటు కారులో వెళ్లాడు. మార్గమధ్యంలో, కారు ముందు సీటులో కూర్చున్న తేజేశ్వర్‌పై దాడి చేసి, కత్తితో గొంతుకోసి దారుణంగా హత్య చేశారు. అనంతరం, మృతదేహాన్ని తాళ్లతో కట్టేసి, ఒక కవర్‌లో చుట్టి, పాణ్యం సమీపంలోని గాలేరు నగరి కాల్వ వద్ద పడేశారు.

**కుట్రలో పాలుపంచుకున్న 8 మంది అరెస్ట్**

తేజేశ్వర్ అదృశ్యంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తు వేగవంతం చేసి హత్యోదంతాన్ని ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన బ్యాంకు మేనేజర్ తిరుమలరావు, తేజేశ్వర్ భార్య ఐశ్వర్య, ఆమె తల్లి సుజాత, హత్య చేసిన మనోజ్, అతనికి సహకరించిన మరో ఇద్దరు వ్యక్తులు, కారు డ్రైవర్ మరియు ఈ వ్యవహారంలో మధ్యవర్తిత్వం వహించిన మరో వ్యక్తితో సహా మొత్తం 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారిస్తున్నామని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

---

## రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు హరీశ్ రావు సవాల్

- తెలంగాణ ప్రభుత్వ రైతు భరోసా సంబరాలపై హరీశ్ రావు తీవ్ర విమర్శ
- రైతులకు కష్టాలు మిగిల్చి ఉత్సవాలు చేసుకుంటున్నారని మండిపాటు
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం 11 సార్లు రైతుబంధు ఇచ్చిందని గుర్తు చేసిన హరీశ్
- రూ.80 వేల కోట్లు పంపిణీ చేసినా ఏనాడూ సంబరాలు చేసుకోలేదని వెల్లడి
- గోదావరి-బనకచర్ల అంశంపై ప్రభుత్వ పెద్దలకు అవగాహన లేదని ఎద్దేవా

సిద్దిపేట పవర్, హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'రైతు భరోసా' విజయోత్సవ సభల పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తూ సంబరాలు నిర్వహించుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎలాంటి నైతిక అర్హత లేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల కోసం ఏం చేసిందని ఈ ఉత్సవాలు జరుపుకుంటుందో చెప్పాలని ప్రశ్నించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము రైతులకు అందించిన తోడ్పాటును హరీశ్ రావు గుర్తుచేశారు. "మేము అధికారంలో ఉన్నప్పుడు 11 దఫాలుగా రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాల్లోకి నేరుగా రూ.80 వేల కోట్లు జమ చేశాం. కానీ, ఏనాడూ ఇలాంటి ఉత్సవాలు, సంబరాలు నిర్వహించుకోలేదు" అని ఆయన తెలిపారు. రైతులకు పంట పెట్టుబడి సాయాన్ని నిజాయతీగా అందించాలనే లక్ష్యంతోనే ఆ కార్యక్రమాన్ని అమలు చేశామని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సృష్టించిన ఆర్థిక ఇబ్బందుల సమయంలో కూడా, ఎమ్మెల్యేలు, ఎంపీల జీతాల్లో కోత విధించినప్పటికీ, రైతులకు రైతుబంధు నిధుల జమ మాత్రం ఆపలేదని ఆయన నొక్కి చెప్పారు. కేసీఆర్ సారథ్యంలో తాము ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని హరీశ్ రావు అన్నారు. "నేడు దేశంలోని కొన్ని రాష్ట్రాలు రైతుబంధు తరహా పథకాలను అమలు చేస్తున్నాయంటే, దానికి కారణం కేసీఆర్ ముందుచూపే" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తావిస్తున్న గోదావరిబనకచర్ల ఎత్తిపోతల పథకంపై తెలంగాణ ప్రభుత్వ పెద్దలకు కనీస అవగాహన కూడా లేదని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గానీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గానీ వస్తే తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం వాటిల్లుతుందో వివరించడానికి తాను సిద్ధమని హరీశ్ రావు స్పష్టం చేశారు.

---

# రాష్ట్రం దివాలా తీస్తే.. ఆ ముగ్గురూ సంపన్నులెలా అయ్యారు

- ఆ ముగ్గురు కోటీశ్వరులు ఎలా అయ్యారని ప్రశ్న
- రైతులకే తమ ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యమన్న సీఎం రేవంత్
- గత కేసీఆర్ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ధ్యేయమని ప్రకటన
- పదేళ్ల బీఆర్ఎస్, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్న ముఖ్యమంత్రి



సిద్దిపేట పవర్, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ హయాంలో అప్పుల కుప్పగా మారితే, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు మాత్రం ఎలా సంపన్నులయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, తమ 18 నెలల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

కేవలం తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రూ.9 వేల కోట్ల నిధులను జమ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రైతుల ఆశీర్వాదం వల్లే తాను చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయ్యానని, వారి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ ప్రజా ప్రభుత్వంలో రైతులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆ తర్వాతే మహిళలు, యువతకు స్థానం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగలా మార్చేందుకే వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని ఆయన తెలిపారు. గతంలో వరి వేసుకుంటే ఉరేననే పరిస్థితి ఉండేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పి, 48 గంటల్లోనే డబ్బులు జమ చేశామని వివరించారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలవడం గర్వకారణమని, వ్యవసాయం అంటే రైతును రాజును చేయడమేనని ఆయన ఉద్ఘాటించారు.

ఈ సందర్భంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ రాష్ట్రం నెత్తిన రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పులు పెట్టి వెళ్లారని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలడం కూడా జరిగిపోయిందని విమర్శించారు. "కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వారంతా ఎలా సంపన్నులయ్యారు?" అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 60 వేల ఉద్యోగాలు కల్పించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో 'అమ్మ ఆదర్శ పాఠశాలలు' తీసుకువచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటించారు. ఇందుకోసం అనేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు.

మహిళలకు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించి ఆదుకున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించామని అన్నారు. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అద్దెకు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని, 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళలకే అప్పగించామని వివరించారు. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను కూడా స్వయం సహాయక సంఘాలకే అప్పగించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

---

# ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాలతో చేశారు?

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు ఈటల వాంగ్మూలం
- ప్రభాకర్ రావు ఎవరి ఆదేశాలతో ట్యాపింగ్ చేశారో చెప్పాలన్న ఈటల
- హుజూరాబాద్, గజ్వేల్, మునుగోడు ఎన్నికల్లో తన ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపణ
- ప్రభాకర్ రావు నియామకం నిబంధనలకు విరుద్ధమని వ్యాఖ్య
- కాళేశ్వరం, ట్యాపింగ్ నివేదికలు బయటపెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్



సిద్దిపేట పవర్, హైదరాబాద్:

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎవరి ఆదేశాల మేరకు ఫోన్లను ట్యాపింగ్ చేశారో స్పష్టం చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి నేడు సిట్ ముందు హాజరై ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.

అనంతరం ఈటల మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, గతంలో తన ఫోన్‌ను అనేక సందర్భాల్లో ట్యాప్ చేశారని ఆరోపించారు. "నేను హుజూరాబాద్‌లో పోటీ చేసినప్పుడు, 2023లో గజ్వేల్‌లో ఎన్నికల బరిలో నిలిచినప్పుడు అత్యంత దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్‌ను ట్యాప్ చేశారు. అంతేకాకుండా, మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మేం ఎవరితో సంభాషిస్తున్నాం, ఎలాంటి వ్యూహాలు రచిస్తున్నామనేది కూడా ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణలను సైతం కాల్ డేటాలో పొందుపరిచారు. ధైర్యంగా ఎదుర్కోలేనివారే ఇలాంటి చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడతారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభాకర్ రావు నియామకంపై కూడా ఈటల రాజేందర్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. "ప్రభాకర్ రావు ఐపీఎస్ అధికారి కాకపోయినా, నిబంధనలకు విరుద్ధంగా ఆయనను ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. ఒక విశ్రాంత అధికారిని కీలకమైన పదవిలో అక్రమంగా కొనసాగించారు. మార్గదర్శకాలన్నింటినీ తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టు లాంటిది. ఈ వ్యవహారంలో కేవలం రాజకీయ నాయకులే కాకుండా, జడ్జిలు, మంత్రులు, పార్టీల ముఖ్య నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు" అని ఆయన ఆరోపించారు.

గత ప్రభుత్వ హయాంలో ఇంటెలిజెన్స్ విభాగం మొత్తం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే నడిచిందని ఈటల విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నియమించిన కమిటీ ఇచ్చిన నివేదికను ఇప్పటికీ ప్రభుత్వం బయటపెట్టకపోవడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. "ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి దాదాపు ఏడాదిన్నర కావస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు లాలూచీ పడకపోతే, ఈ విచారణ నివేదికలను ఎందుకు వెల్లడించడం లేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

---

## రూ.10 ఇచ్చి మైనర్ బాలికపై యువకుడి అఘాయిత్యం..

సిద్దిపేట పవర్, ఆదిలాబాద్:

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో రూ.10 రూపాయలు ఇచ్చి మైనర్ బాలిక పై యువకుడు అఘాయిత్యానికి పాల్పడ్డ ఘటన చోటు చేసుకుంది. షీటీం అవగాహనతో విషయం బయటకు వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేశారు.. నిందితుడు బంగారిగూడకు చెందిన జాదవ్ కృష్ణగా గుర్తించి అరెస్టు చేశారు.

అసలు ఏం జరిగిందంటే.. జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు షీ టీం బృందం వివిధ కళాశాలలో పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాల నిర్వహిస్తున్న సమయంలో ఆదిలాబాద్ పట్టణం లోని ఒక పాఠశాలలో షీ టీం బృందం మహిళల పట్ల విద్యార్థుల పట్ల గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పిస్తోంది. ఈ సందర్భంలో ఒక విద్యార్థిని షీ టీం బృందాన్ని సంప్రదించి తనకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించింది. వెంటనే స్పందించిన షీ టీం బృందం కుటుంబ సభ్యులకు వివరాలను వెల్లడించి, తండ్రి ద్వారా ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించింది.

---

# విరివిగా.. విదేశీ మద్యం

- ఏటా రూ.500 కోట్ల మేర నష్టపోతున్న ఆబ్కారీ శాఖ
- విమానాలు, రైళ్లు, రోడ్డు మార్గాల్లో రాష్ట్రంలోకి..
- ఎక్కువగా ఢిల్లీ, గోవా, హరియాణాల నుంచే..
- విదేశాల నుంచి దర్జాగా తెచ్చుకుంటున్న
- మందుబాబులు ఎక్కడ పార్టీలు జరిగినా
- పెద్దఎత్తున దొరుకుతున్న ఎన్‌డీపీఎల్
- ఆదాయం కోసం బీర్లు, విస్కీ ధరలు పెంచుతున్న ప్రభుత్వం
- మద్యం అక్రమ దిగుమతిపై మాత్రం చోద్యం




సిద్దిపేట పవర్, హైదరాబాద్:

రాష్ట్రంలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డీపీఎల్) దందా నడుస్తోంది. వాయు, రోడ్డు అనే తేడా లేకుండా వీలున్నన్ని మార్గాల్లో ఈ అక్రమ మద్యం తెలంగాణలోకి విచ్చలవిడిగా ప్రవే శిస్తోంది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి భా రీగా గండిపడుతోంది. విదేశీ, ఇండియన్ మేడ్ ఫారి న్ లిక్కర్ (ఐఎంఎఫ్ఎల్) ముసుగులో జరుగుతున్న ఈ ఎన్‌డీపీఎల్ లిక్కర్ దందాతో ఏటా ఖజానాకు రూ.300 నుంచి రూ.500 కోట్ల వరకు నష్టం వస్తోందని ఎక్సైజ్ వర్గాలే అంటున్నాయి. అయితే ఆదాయం పెంపు పేరుతో లిక్కర్, బీర్ల ధరలను పెంచుతున్న ప్రభుత్వం ఈ దందాను అరికట్టే విషయంలో మాత్రం చోద్యం చూస్తోందనే విమర్శలు ఉన్నాయి. ఎక్కడ అనుమతుల్లేని పార్టీలు జరిగినా, పెద్ద మొత్తంలో నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం కూడా పట్టుబడుతుండటమే ఇందుకు నిదర్శనం.

**వీఐపీలే కాదు..ముఠాలు కూడా**

ఎన్‌డీపీఎల్ రాష్ట్రంలోకి అనేక మార్గాల్లో ప్రవేశిస్తోంది. ప్రతి వ్యక్తి వద్ద కనీసం ఆరు లీటర్ల వరకు మద్యం ఉండొచ్చనే నిబంధన ఉంది. దీంతోపాటు విదేశాలకు వెళ్లి వచ్చే వారికి ఎయిర్‌పోర్టుల నుంచి మద్యం తెచ్చుకునే వెసులుబాటు ఉంది. ఈ నేపథ్యంలో వీఐపీలు ఎక్కువగా విదేశాల నుంచి మద్యాన్ని తెచ్చుకుంటారు. వీరికి తోడు ఈ మద్యం కోసం రాష్ట్రంలో ముఠాలు కూడా ఏర్పడ్డాయి. ఇతర దేశాల్లో ఖరీదైన విదేశీ మద్యం బాటిల్ రూ.12వేలు ఉంటుందని సమాచారం. అయితే, అదే మద్యాన్ని తెలంగాణలో రూ.25వేల వరకు అమ్మే వీలుంది. అదే బ్రాండ్ మద్యం ఇక్కడ అంత ధర పలుకుతుంది. దీంతో విదేశాలకు వెళ్లి వచ్చే ప్రయాణికుల వివరాలను సేకరించి వారితో తప్పనిసరిగా మద్యం తెప్పించేలా ఈ ముఠా సభ్యులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. లేదంటే ఎయిర్‌పోర్టుల్లోనే ప్రయాణికులతో మద్యం కొనుగోలు చేయిస్తున్నారు.

ఈ మ ద్యాన్ని బయట అమ్ముకొని లాభాలు గడిస్తున్నారు. ఢిల్లీ లాంటి కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ మద్యం ధరలు తక్కువగా ఉంటాయి. హరియాణా, గోవా ల్లోనూ తెలంగాణతో పోలిస్తే మద్యం ధ రలు చాలా తక్కువ. ఇక్కడ ఐఎంఎఫ్ఎల్ ధరలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఈ రాష్ట్రాల నుంచి రైళ్లు, ఇతర రవాణా మార్గాల్లో మద్యం తెప్పిస్తున్నారు. ఏకంగా కొన్నిసార్లు ట్రాన్స్‌పోర్ట్ బుక్ చేసి మరీ ఎన్‌డీపీఎల్ తెప్పిస్తున్నారని ఎక్సైజ్ వర్గాలే అంటున్నాయి. ఈవెంట్ మేనేజర్లు, పార్టీల నిర్వాహకుల పేర్లతో ఈ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముకుంటున్నా, ఎక్సైజ్ వర్గాలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా కేవలం ప్రత్యేక డ్రైవ్‌లకు మాత్రమే ఎక్సైజ్ శాఖ పరిమితం కావడం గమనార్హం. ఆ డ్రైవ్‌లు ముగియగానే మౌనం వహించడం, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంల దాడులు సరిగా జరగకపోవడం, సరిహద్దు చెక్‌పోస్టులు నిర్వీర్యంగా మారడం ఎందుకనే ప్రశ్నలకు ఆ శాఖ అధికారుల వద్ద సమాధానం లేదు.

**స్పెషల్ డ్రైవ్‌లు సరిపోతాయా?**

రాష్ట్రంలో డ్యూటీ చెల్లించని మద్యాన్ని అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్‌లు మాత్రమే సరిపోవని ఆ శాఖ అధికారులే చెబుతున్నారు. గతంలోనూ ఈ రకమైన డ్రైవ్‌లు నిర్వహించిన ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఇటీవల కూడా ప్రత్యేక దాడులు నిర్వహించింది. సీనియర్ అధికారి షానవాజ్ ఖా సిం నేతృత్వంలో ఈ నెల 3వ తేదీ నుంచి వారం రో జుల పాటు ఎక్కడికక్కడ నిఘా పెట్టి విదేశీ మద్యం అమ్ముతున్న వారిని పెద్ద ఎత్తున గుర్తించింది.

వారి వద్ద నుంచి రూ.లక్షలు విలువ చేసే మద్యాన్ని స్వా□ధీనం చేసుకుంది. అయితే, ఈ డ్రైవ్ ముగిసిన వెంటనే హైదరాబాద్ శివార్లలో జరిగిన ఓ సెలబ్రిటీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం పట్టుబడడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఎన్‌డీపీఎల్‌ను నియంత్రించి ఎక్సైజ్ ఆదాయానికి గండి పడకుండా ఉండాలంటే స్పెషల్ డ్రైవ్ నిరంతరంగా కొనసాగాలని, ఎక్కడికక్కడ నిఘా పెంచాలని, ఎయిర్‌పోర్టులు, రైల్వే స్టేషన్ల వద్ద చెక్‌పోస్టులు పెట్టాలని, రాష్ట్ర సరిహద్దుల్లోని చెక్‌పోస్టులను మరింత పటిష్టం చేయాల్సి ఉందని ఆ శాఖ అధికారులే చెబుతున్నారు. ఈ దిశగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుంటేనే ఎన్‌డీపీఎల్ అరికట్టడం సాధ్యమవుతుందనే చర్చ ఆ శాఖ వర్గాల్లో జరుగుతోంది. మరి, ప్రభుత్వం ఏం చేస్తుందో వేచి చూడాల్సిందే...!

## పూర్వ విద్యార్థులు ఫ్యాన్‌లు అందజేత



**సిద్దిపేట పవర్:**

సిద్దిపేట ప్రభుత్వ నూతనోన్నత పాఠశాల 2007-08 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పట్టణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాల చదువుకునే రోజుల్లో తమ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని, ఒకరికొకరు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగ, వ్యాపార వివరాలపై చర్చించుకున్నారు. తమకు పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలనే ఆలోచనతో విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రభుత్వ నూతనోన్నత పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం పూర్వ విద్యార్థులు ఫ్యాన్‌లు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది వారిని అభినందించారు. కార్యక్రమంలో హరీశ్, నరేష్, చిత్ర, నాగమణి, టీచర్లు రవిందర్‌రెడ్డి, గీత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శం ఆ కుటుంబం..

- **ఒకే కుటుంబంలో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు..**
- **అభినందనలు తెలిపిన బంధువులు, గ్రామస్థులు..**

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం తెచ్చుకోవాలని కోరిక ఉంటుంది. కానీ ఆ అదృష్టం కొందరినే వరిస్తుంటుంది. సాధారణంగా తల్లిదండ్రులంతా తమ పిల్లలు మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరుకుంటుంటారు. పూర్తి వివరాలలోకి వెళితే సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం చర్ల అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కోమటిరెడ్డి రామచందర్ ఆర్టీసీ లో కండక్టర్ గా పనిచేస్తూ కుటుంబం ని పోషించుకుంటున్నాడు. కాగా అతనికి ముగ్గురు పిల్లలు కాగా వారిలో పెద్ద కూతురు శిల్పా గతంలో పంచాయితీ సెక్రటరీ గా ఉద్యోగం సంపాదించగా, చిన్న కూతురు శ్రీలత పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించింది. కాగా తాజాగా అతని కుమారుడు రమాకాంత్ కోర్టు మాస్టర్ గా గెజిటెడ్ ర్యాంక్ ఉద్యోగం ను సంపాదించాడు. ఒకే ఇంట్లో ఒక్కరి తర్వాత ఒక్కరు మొదటి ప్రయత్నం లోనే ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం పట్ల బంధువులతో పాటు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.







## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పట్ల పోలీసుల నిర్లక్ష్యం



- **ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసుల పట్ల పోలీసుల నిర్లక్ష్యం**
- **రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు డిబిఎఫ్ పిర్యాదు**

ఎస్సీ ఎస్టీ అత్యాచారాల సంఘటన లపై గజ్వేల్ డివిజన్ పోలీసులు నిర్లక్ష్యం వహస్తున్నారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు దళిత బహుజన ఫ్రంట్ పిర్యాదు చెసింది.మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు డిబిఎఫ్ నేతలు పి.శంకర్,దాసరి ఎగొండ స్వామి,పొతరాజు శంకర్,బ్యాగిరి బెజ్జంకి తిరుపతి లు బాధితుల తోకలిసి విన్నవించారు. కూకునూర్ పల్లి పోలీస్ స్టేషను పరిధి లోని ముద్దాపూర్ గ్రామానికి చెందిన ఎలూరి రాజవ్వ,నర్సయ్య కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణ చేసినప్పటికీ ఇ కేసు విచారణలో అప్పటి ఎసిపి నిర్లక్ష్యం వహించి తప్పుడు కేసుగా కేసు ను క్లోజ్ చెసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పిర్యాదు చేయగా చైర్మన్ స్పందించి తిరిగి విచారణ చేయాలని పోలీస్ కమిషనర్ ను,గజ్వేల్ ఎసిపి ని ఆదేశించారు. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కొరారు.జిల్లా లో బెస్ట్ అవలెబుల్ పధకం కింద పెండింగ్ బకాయిలు చెల్లించకపొవడంతో ప్రవెట్ పాఠశాలల యాజమానులు విద్యార్థులను తీవ్ర ఇబ్బందుల పాలు చెస్తున్నారని వివరించారు.చిన్నకొడూర్ మండలం రాముని పట్ల, మేడిపల్లి లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ లకు నిధులు మంజూరు చెయించాలని డిబిఎఫ్ నాయకులు కొరారు.నంగనూరు మండలం ముగ్దుం పూర్ గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ లక్ష్మి నర్సమ్మ భూమి ని సాదాబైనామతో భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చెయించిన వారి నిలదిస్తే కులం పేరుతో దూషించి అవమాన పర్చారని విన్నవించారు.కొమురవెళ్ళి మండల పొసాన్ పల్లి దళితు డైన సతీష్ కిరాణ షాపును కూల్చివేసిన పంచాయతి కార్యదర్శిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చిన్నకొడూర్ మండలం మేడిపల్లి లో అసైన్డ్ భూమి ని కబ్జాచేసిన వారి నుండి స్వాధీనం చేసుకొని దళితులకు పంపిణీ చేయాలన్నారు. దుబ్బాక మండలం హబ్షిపూర్ కు చెందిన మూడెకారాల దళిత భూ హక్కు దారులకు విద్యుత్ కనెక్షన్ లు మంజూరు చేయాలని విన్నవించారు.



# సిద్దిపేట జోయాలుక్కాస్‌లో అతి పెద్ద ఆభరణాల సేల్.

- **మజూరీ చార్జీలపై 50 శాతం తగ్గింపును ప్రకటించింది.**
- **జూన్ 13 నుండి జూలై 13 వరకు.**
- **జిల్లా ప్రజలు గ్రామాల ప్రజలు కస్టమర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.**
- **జోయాలుక్కాస్ మేనేజర్ టి.లిగేష్ మార్కెటింగ్ జే ప్రవీణ్.**

**సిద్దిపేట పవర్ టౌన్ ప్రతినిధి:**

సిద్దిపేట: ఆకట్టుకునే ఆభరణాలకు నిలయమైన జోయాలుక్కాస్ షో రూం అతి పెద్ద ఆభరణాల సేల్ ను ప్రకటించింది. ఈ ఏడాది జూన్ 13 నుండి జూలై 13 వరకు అన్ని జోయాలుక్కాస్ షోరూంలలో వినియోగదారులకు గోల్డ్, కట్, అన్‌కట్ డైమండ్స్, ప్లాటినమ్, వెండి, ప్రెషస్‌స్టోన్ జ్యువెలరీ శ్రేణిలో మజూరీ చార్జీలపై 50 శాతం తగ్గింపును ప్రకటించింది.

జోయాలుక్కాస్ చైర్మన్ డాక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ ఆభరణాల కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారునికి ఆనందదాయకమైన అనుభూతిని మిగిల్చేలా సేవలందించడమే తమ లక్ష్యమని తెలిపారు. అన్ని షోరూంలలో ఈ ఆఫర్ ప్రయోజనాలను పొందవలసిందిగా వినియోగదారులకు సూచించారు. జోయాలుక్కాస్ నుండి చేసిన ప్రతి కొనుగోలుపై వినియోగదారులు జీవితకాలం నిర్వహణ, ఏడాది ఉచిత బీమా, బై బ్యాక్ హామీ పొందుతారని తెలిపారు.










# మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు

- **గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**
- **మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత.**
- **డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం**
- **ముఖ్యంగా యువత ఆనందం కొరకు డ్రగ్స్ అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**నంగునూరు జూన్ 24 సిద్దిపేట పవర్**



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరము యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఉంటామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





# మృతురాలు కుటుంబానికి అర్థిక సహాయం

- **అనారోగ్యం తో నిరుపేద కుటుంబనికి చెందిన మహిళ మృతి**
- **హరీశ్ రావు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం**

**నంగునూరు జూన్ 24 సిద్దిపేట పవర్** నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బాలెల్లవ్వ అనారోగ్యంతోటి మరణించినారు ఈ విషయం మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ సోమిరెడ్డి బి గారికి తెలుపగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారికి దిష్టికి తీసుకెళ్లగా తక్షణ సాయం ఐదువేల రూపాయలు పంపించినారు ఈ కార్యక్రమంలో డాకూరి భాస్కర్ రెడ్డి సంగుం పురేందర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి మల్లేశం డాకూరి శ్రీనివాసరెడ్డి వంగర మల్లరెడ్డి దేవులపల్లి రాజు దేవులపల్లి కనకయ్య ఎల్లయ్య కందికట్ల రాజు దేవులపల్లి రమేష్ కొంకటి లింగం తదితరులు పాల్గొన్నారు

# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని పరామర్శించిన చేర్యాల BRS నాయకులు

**చేర్యాల, జూన్ 24 (సిద్దిపేట పవర్)**

ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ నియోజకవర్గం ఆరోగ్య ప్రదాత, విద్యాదాత ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించడం జరిగింది.. పరామర్శించిన వారిలో BRS రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి, నాలుగు మండలాల యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ కొంగరి గిరిధర్, యూత్ అధ్యక్షులు యాట బిక్షపతి పాల్గొన్నారు



# రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలో ఆధునిక గోశాల నిర్మించండి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, జూన్ 24:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలో ఆధునిక గోశాల నిర్మించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వారు ముఖ్యమంత్రి ని కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , వాకిటి శ్రీహరి తో పాటు కలసి వినతి పత్రం అందజేశారు.. ఆధునిక గోశాల నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లి గ్రామంలో 40 ఎకరాల స్థలం గుర్తించినట్టు ముఖ్యమంత్రి దృష్టికి విప్ తెచ్చారు. గోశాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని, సరిపడ వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు..



# కాంగ్రెస్ తోనే రైతు రాజ్యం సాధ్యం

- రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- ఘనంగా రైతు భరోసా విజయయోత్సవాలు
- బాణాసంచా పేల్చి రైతులు, కార్యకర్తల మధ్య మిఠాయిల పంపిణి
- చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం యాదవ్

కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని రైతుల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మీసం మహేందర్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత brs ప్రభుత్వ హయాంలో రైతులకు వరి వేస్తే ఉరి అని ఒక నయ నిజం లాగా రైతులను brs నాయకులు అణిచివేసారని గుర్తు చేసారు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాటకు కట్టుబడి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలాతీసెల చేసిన.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ చేసిన అప్పులతో ప్రభుత్వ యంత్రాంగాన్ని నడపడమే కష్టంగా ఉన్న పరిస్థితులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల కండ్లల్లో సంతోషం చూడడానికి రాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో brs ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్లకు బడా పారిశ్రామికవేత్తల రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఎకరాకు పది వేలు ఇచ్చి అడ్డగోలుగా అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు రైతు భరోసా అందించామనీ తెలియజేసారు ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ గార్ల ఆదేశాల మేరకు చిన్న కోడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున రైతులు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బాణాసంచ కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాములు యాదవ్ , ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్ , కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, ఫిషర్ మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సలీం, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సింగిరాల లక్ష్మి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నమూన్ల వినోద్, గొట్టిపర్తి చందు, మంద శ్రీకాంత్, హరిబాబు, కనకయ్య, కొమ్ము రాజు, కొమ్ము ఎల్లయ్య, కర్రే మధు, నరేష్, మనోహర్, మోహన్, నక్కరాజు, గుడిమల్ల మల్లేశం పసుపుల బాబు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ది రైతుల సంక్షేమ ప్రభుత్వం

- పెట్టుబడి కింద రైతు భరోసాను అందించిన ముఖ్యమంత్రి
- రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- రుణమాఫీ జరిగితే రాజీనామా చేస్తానన్న మాట బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిలబెట్టుకోవాలి
- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ వల్లే అన్ని వర్గాల అభివృద్ధి
- రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తాం
- పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు పండుగ సందర్భంగా సంబరాలు చేసిన రైతులు కాంగ్రెస్ నాయకులు
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

**సిద్ధిపేట** కాంగ్రెస్ ది రైతుల సంక్షేమ ప్రభుత్వం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని నర్సాపూర్ వద్ద పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెట్టుబడి కింద రైతు భరోసాను అందించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రైతులతో కలిసి బానసంచ కాల్చి రైతు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ పెట్టుబడి కింద ఎకరానికి 6000 వేల రూపాయలు రైతు భరోసాగా రైతుల ఖాతాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జమ చేశారు అని అన్నారు. రైతులకు ప్రజలకు మహిళలకు ఇచ్చిన మాటలు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నది అని అన్నారు. రైతులకు కూడా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తామన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి విజయంతో ముందుకు వెళ్తున్నారు అని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంతో పాటు అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. పెట్టుబడి కింద రైతులకు సాయం అందుతుంటే వారందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మనసారా ఆశీర్వదిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట మహేందర్, అర్షద్ హుస్సేన్, గ్యాదరి మధు, గాయాసుద్దీన్, నజ్జు, కావేరి పద్మా రెడ్డి, రాజ్ రెడ్డి, శ్రీకాంత్, ఫయాజ్, సలీం, పవన్ తదిరులు పాల్గొన్నారు.




# పేదలకు అండగా BRR ఫౌండేషన్

**కొమురవెల్లి, జూన్ 24 (సిద్దిపేట పవర్)** BRR ఫౌండేషన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రజలకు కొద్ది రోజుల క్రితం కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి కంటి ఆపరేషన్ లు చేయించారు...ఈ సందర్భంగా వారికి మరొక సారి కొమురవెల్లి మండల కేంద్రంలో కంటి పరీక్షలు చేశారు...ఈ సందర్భంగా కంటి పరీక్ష చేసుకున్న వారు మాట్లాడుతూ దేవుడు మాకు జన్మనిస్తే, రాజేందర్ రెడ్డి కంటి చూపుతో పునర్జన్మ నీ ఇచ్చారు అని, ఆయనకు మేము జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేశారు...BRR ఫౌండేషన్ బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఉన్న వాటిలో కొమురవెల్లి మండల ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు..




# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం యువతతోనే సాధ్యం

**దుబ్బాక ఎస్ ఐ గంగరాజు**

**దుబ్బాక జూన్ 24.**

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ కోరారు. మంగళవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన, మహిళల రక్షణకు షీ టీమ్స్ పనితీరు, మహిళలపై వేధింపులు, దాడులు పాల్పడే వారిపై ప్రయోగించే కఠిన చట్టాలు వంటి అంశాలపై ఆయన అవగాహన విద్యార్థులకు కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. గంజాయి, కోకైన్, డ్రగ్స్ వంటి పలు మాదకద్రవ్యాల వాడకం వల్ల పచ్చని కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని, వీటి వల్ల యువత విచక్షణ కోల్పోయి, క్షణికావేశంలో నేరాలకు పాల్పడుతూ, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వల్ల జరుగుతున్న అనర్థాలను ప్రతి ఒక్కరు గుర్తించాలని, అవగాహనతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. మహిళల రక్షణకే షీ టీమ్స్ ప్రధానంగా పనిచేస్తాయని, వారికి ప్రయాణాల్లో, పని ప్రదేశాల్లో, ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుంచి రక్షించడం షీటీమ్స్ ప్రధాన బాధ్యత అని తెలిపారు. చిన్నారులకు సంబంధించిన అసభ్యకర వీడియోలు చూసినా, వాటిని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. విద్యార్థినిలు, మహిళలు వేధింపులకు గురైతే తక్షణమే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. శాస్త్ర సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై మరింత అవగాహనను కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటయ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ లో వ్యవసాయాన్ని లాభసాటి చేసేంత వరకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

- వ్యవసాయం దండుగ కాదు పండుగ చేయడం లక్ష్యం
- ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేంతవరకు ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలబడుతూనే ఉంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో వీడియో కన్ఫరెన్స్ లో రైతులతో ముఖముకి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం దండుగ కాదు పండుగ రైతులను రాజులను చేయడమే లక్ష్యంగా పని చేస్తామని పునరుద్ఘాటించారు. రైతు భరోసా కింద ఈ నెల 16 వ తేదీన రైతు ఖాతాల్లోకి డబ్బు వేయడం ప్రారంభించినప్పటి నుంచి చెప్పిన మాట ప్రకారం 9 రోజుల్లోగా 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం పూర్తయిందని ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రామిరెడ్డి మండల వ్యవసాయ అధికారి వసంత రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ బత్తిని క్రాంతి కుమార్ మాజీ సర్పంచులు కొంపల్లి కర్ణాకర్ శ్రీనివాస్ రెడ్డి గాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి కషామైన మహేందర్ శ్రీనివాస్ గుప్తా అజిజ్ రామిరెడ్డి మల్లికార్జున రెడ్డి జనర్దన్ రెడ్డి విద్యాధర్ బింగి నర్సిములు ఆంజనేయులు చంద్రశేఖర్ గుప్తా సమతా ఖలీల్ వెంకట్ దోమ శేఖర్ ఎర్రవల్లి వెంకటేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.




# ఎందుకు ఈ రైతు సంబరాలు??

**ప్రభుత్వాన్ని ప్రశ్నించిన BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గదరాజు చందు**

**చేర్యాల, జూన్ 24 (సిద్దిపేట పవర్)** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఈ రైతు సంబరాలు అర్థం లేనివి అని, రైతులకు 15,000 ఇస్తానని చెప్పి 12,000 మాత్రమే ఇస్తున్నారని డా.గదరాజు చందు గుర్తు చేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టారు, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేశారు, రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేశారు, అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసారు.. ప్రీమియం చెల్లించక రైతు బీమా అమలు ప్రశ్నార్థకం చేస్తున్నారు.. పంట బీమా అని చెప్పి మోసం చేశారు.. దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయిస్తున్నారు..లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బేడీలు వేశారు.. ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు కూడా ఇవ్వలేదు ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరపలేదు... వీటి అన్నిటికి సమాధానం చెప్పి రైతు సంబరాలు చేయాలి అని ప్రభుత్వాన్ని చందు డిమాండ్ చేశారు..



# నా దళిత బిడ్డల కోసం నేను అండగా నేను ఎల్లప్పుడూ అండగా ఉంటా..

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 24**

గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించి ఎస్సి, ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కొరకు రూపొందించిన చట్టాలు, సంక్షేమ పథకాలు గురించి సంపూర్ణ అవగాహనను అధికారులు కల్పించాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సి, ఎస్టీ ల్యాండ్ మరియు అట్రాసిటీస్ కేసులపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల మరియు తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులలు, అధికారులు, ఎస్సి, ఎస్టీ సంఘాల సభ్యులతో కలిసి సమీక్షించారు. సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు మొదటగా జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అవసరమైన కేసుల వివరాల నివేధికను అందించాలని పోలీస్ అధికారులను కోరారు. జూలై నెలాఖరులోగా పెండింగ్ లో ఎస్సి, ఎస్టీ లకు సంబంధించిన కేసులను పరిష్కరించాలని, ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డెను మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సమావేశాన్ని నిర్వహించి ఎస్సి, ఎస్టీ ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, విదేశివద్య, రాజీవ్ యువ శక్తి వంటి పథకాలను గురించి తెలియజేయండంతో పాటు చట్టాలు మరియు సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ఎస్సి, ఎస్టీలను చైతన్య పరచాలన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను గ్రామంలోని చావడి, గ్రామపంచాయితి లేదా ప్రధాన కేంద్రంలో అన్ని కులాలను బాగస్వాములను చేసి శాఖపరమైన అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కొత్త డివిఎంసి కొత్త సభ్యుల ఎన్నికను గురించి జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల గడ్డం వివేక్ గారి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనె సభ్యుల ఎన్నికకు సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ఆదేశాలు జారీ చేయించడం జరుగుతుందని హామిఇచ్చారు. నెలలో ఒకసారి నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి క్రిందిస్థాయి సిబ్బంది కాకుండా నేరుగా తహసీల్దార్, ఎస్ఐ లు మరియు సంబంధిత శాఖల అధికారులు తప్పక హజరుకావాలని, ఈ దిశగా అధికారులకు కలెక్టర్, సిపీ లు తగు ఆదేశాలను జారీ చేయాలని ఆదేశించారు. ఎడాదికి సంబంధించిన సివిల్ రైట్ డే కార్యక్రమానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయడం ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గోనే అవకాశాలు ఉంటాయన్నారు. జిల్లాలో బెస్ట్అవలేబుల్ స్కూళ్లకు సంబంధించి నిధుల అమలులో జాప్యం లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని, స్కూల్ లలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, బుక్స్ అందించడంలో ఆలస్యం కాకుండా మరియు పిల్లలకు ఎలాంటి బేషజాలు లేకుండా చూడడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి బెస్ట్ అవలేబ్ స్కూల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారానికి తగు ఆదేశాలను జారీ చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 2 సెట్ల యూనిఫాం లను ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఒకటి మాత్రమే ఇవ్వగ, త్వరలో రెండవ యూనిఫాంకూడా అందించేలా చర్యలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో పదవ తరగతిలో 91.92 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు డిఈఓ ను, టీచర్లను అభినందించారు. ఏస్సీ/ఎస్టీ ల భూములు అన్యాక్రాంతం అవుతున్నట్లు గతంలోనే అధికారులకు తెలియజేయడం జరిగిందని, దానిపై అధికారులు విచారణ చేపట్టి సమగ్ర నివేదికను అందించాలని. ఎస్సీ/ ఎస్టీ లపై దాడులు చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని. సిద్ధిపేట లో బంజారా భవన్ కొరకు నెలాఖరులోగా అనువైన స్థలాన్ని గుర్తించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎస్సీ/ఎస్టీ లబ్ధిదారుల వివరాలు కమిషన్ కు అందజేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల ప్రాంతాల్లోనే ఉపయోగించాలని, కాంట్రాక్ట్ పనులలో ఎస్సీ ఎస్టీలకు వారి వాటాల ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ ఎస్టీలకు వారి రిజర్వేషన్ ప్రకారం వాటా కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామన్నారు. హరిజన అనే పదాన్ని నిషేదించినందున హరిజనవాడ లకు బదులుగా దళితవాడలుగా మార్చేందుకు ప్రభుత్వం సృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమానికి హాజరైన పలువురు పలు కేసులు, సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిపి అనురాద ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, లీలాదేవి, జిల్లా శంకర్, రెణికుంట్ల ప్రవీణ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అగ్రవాల్, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవోలు, డీఎస్పీ లు, ఆయాశాఖల అధికారులు ఎస్సి, ఎస్టి సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.



# పటాలు లేని భూ భారతి పోర్టల్!!

**భూ భారతిలో గ్రామ రెవెన్యూ పటాలు ఎక్కడ?**

తెలంగాణలో ప్రతి సర్వే నంబర్ భూమికి మ్యాప్ (పటం) ఉన్నది. రెవెన్యూ గ్రామానికి కూడా పటం ఉంది. నిజాం కాలంలో తయారు చేసిన టిప్పన్ల ఆధారంగా గ్రామ రెవెన్యూ పటాలను సర్వే సెటిల్ మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగం రూపొందించింది. ఈ పటాలన్నింటినీ రాష్ట్ర విభజనకు ముందుగానే కంప్యూటీకరణ చేసి, సీసీఎల్ఏ పోర్టల్లో నాటి ప్రభుత్వం పొందుపరిచి, ప్రజలకు అందుబాటులో ఉంచింది. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ (ఎన్ఐసీ) దీనిని నిర్వహించేది. ప్రతి ఒక్క రైతు భూ వివాదం కానీ గెట్టు సమస్య కానీ వచ్చినప్పుడు మీసేవ కేంద్రానికి వెళ్లి మ్యాప్ తీయించుకుని పరిశీలించుకునేవాడు. మీ సేవ కేంద్రాల నిర్వాహకులు రైతు అడిగిన వెంటనే మ్యాప్ ప్రింట్ కూడా తీసి ఇచ్చేవాళ్లు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత కేసీఆర్ ప్రభుత్వం సీసీఎల్ఏ పోర్టల్ను మార్చి ధరణి పోర్టల్ తీసుకు వచ్చినప్పటికీ పటాలను అందుబాటులో ఉంచింది. కానీ రైతుల సమస్యలు పరిష్కరించే అవకాశం అధికారులకు ఇవ్వలేదు. దీంతో లక్షలాది మంది రైతుల సమస్యలు పెండింగ్లోనే ఉండిపోయాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో రైతుల సమస్యలు పరిష్కరించే అధికారం పూర్తిగా అధికారులకు అప్పగించారు. అధికారులు చేసిన పరిష్కారం నచ్చక పోతే అప్పీల్కు వెళ్లడానికి కూడా అవకాశం ఇచ్చారు. ఇంతవరకూ బాగానే ఉంది. కానీ భూ భారతి వెబ్ పోర్టల్లో సర్వే నంబర్ల వారీగా గ్రామ రెవెన్యూ పటాలు ఎందుకు పొందుపరచలేదన్న సందేహాలు యావత్ రైతాంగంలో వ్యక్తం అవుతున్నాయి.

**మళ్లీ డిజిటలైజేషన్?**

ఈ మధ్యకాలంలో భూమి రికార్డులపై సమీక్ష నిర్వహించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. గ్రామ పటాలన్నీకాగితాలకే పరిమితం అయ్యాయని, వాటన్నింటినీ డిజిటలైజేషన్ చేస్తామని ప్రకటించారు. వాస్తవంగా ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కేంద్రంలోని యుపీఏ ప్రభుత్వం గ్రామ రెవెన్యూ పటాలన్నీడిజిటలైజ్ చేసింది. డిజిటలైజేషన్ అయిన మ్యాప్లన్నింటినీ సీసీఎల్ఏ పోర్టల్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచారు. అప్పటి నుంచి అందుబాటులో ఉన్న గ్రామ పటాలను తాజాగా తీసి వేసి, మళ్లీ డిజిటైజేషన్ చేస్తామని ప్రకటించడంలో ఆంతర్యం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. భూ భారతిలో గ్రామ రెవెన్యూ పటాలు ప్రదర్శించక పోవడంపై రైతుల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. గ్రామ రెవెన్యూ పటం ఆన్లైన్లో ఒక్కో సర్వే నంబర్లో ఎన్నిఎకరాల భూమి ఉంది? ఆ భూమి ఎంత మంది పేరుతో.. ఎన్ని సబ్ డివిజన్లుగా ఉంది? అనే విషయాలపై స్పష్టతను ఇస్తుంది. ఇలా ఒక్కో సర్వే నంబర్ ఆర్ఎస్ఆర్ ఎంత? ఆ భూమి ఎంత మందికి ఉన్నదనేది క్రెడిస్టియల్ మ్యాప్లో స్పష్టంగా ఉండేది. ఇలా రైతుల సమాచారం స్పష్టంగా హద్దులతో సహా కనిపించే మ్యాప్లు, భూ భారతి రావడంతోనే మాయం కావడం, తాజాగా మంత్రి మ్యాప్లను డిజిటలైజ్ చేస్తామని ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఒక రైతు వ్యాఖ్యానించారు.

**మళ్లీ డిజిటలైజేషన్?**

భూ భారతి చట్టం అమలులోకి వచ్చే నాటికి ప్రత్యేక పోర్టల్ రూపొందించి అమలు చేయాల్సి ఉండేది. కానీ ధరణి వెబ్ సైట్నే పేరు మార్చి.. కొంత ఆధునీకరించి అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో వాస్తవంగా భూముల సమగ్ర సర్వే నిజాం కాలంలో చేపట్టారు. నాటి గ్రామ పటాలే నేటికీ అమలులో ఉన్నాయి. అయితే ఒక్కో సర్వే నెంబర్లో అనేక బై నంబర్లు వచ్చాయి. వాటన్నింటినీ కూడా గ్రామ రెవెన్యూ పటంలో చూపించే వివరాలలో సబ్ డివిజన్ నెంబర్లవారీగా కనిపించేవి. తాజాగా తెలంగాణ ప్రభుత్వం భూ సమగ్ర సర్వే చేయాలన్న ఆలోచనలో ఉన్నది. ఈ మేరకు ఐదు గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. ఈ సర్వే కూడా దాదాపు పూర్తికావస్తున్నది. భూ భారతిలో రిజిస్ట్రేషన్ జరిగే భూ కమతానికి ప్రత్యేకంగా సర్వే చేసి మ్యాప్ రూపొందించాలని నిర్ణయించారు. ఆ తరువాతే రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్న నిబంధన తీసుకువచ్చారు. భూ సమగ్ర సర్వే పూర్తిచేసి, కొత్త పటాలు రూపొందించే వరకు ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న పాత పటాలను భూ భారతి పోర్టల్లో పొందుపరచాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పటాలు లేని భూ భారతి పోర్టల్ ను కొనసాగిస్తే అనేక అనుమానాలకు తావిచ్చే ప్రమాదం ఉందని రియల్టర్లు, భూమి నిపుణులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.



**టి గణేష్ బాబు జర్నలిస్ట్ సిద్దిపేట**
**9866338848.**

# చంద్రబాబును చర్చకు పిలవడం మన దురదృష్టకరం..

- కృష్ణ నీళ్ళు ఇప్పటికే ఆంధ్రరాష్ట్రం దోచుకుంది
- గోదావరి విషయంలో కూడా ఇదే జరిగే పరిస్థితి కనిపిస్తుంది
- చంద్రబాబును చర్చకు పిలవడం మన దురదృష్టకరం : జగదీష్ రెడ్డి



**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గోదావరి - కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు.

ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు.

గోదావరికావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు.

కేసీఆర్ చేసిన సూచనలతో ఇప్పటి పరిస్థితులను పోల్చుతూ, అప్పట్లో కేసీఆర్ సముద్రంలో వృథాగా పోతున్న నీటిని రెండు రాష్ట్రాలు కలిసి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలని లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం పూర్తిగా వక్రదిశలోనిదని, ఆయన లక్ష్యం తెలంగాణ ప్రజల హక్కులను పక్కదారి పట్టించడమేనన్నారు.

రైతుల సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేస్తున్న సంబరాలపై కూడా జగదీష్ రెడ్డి కఠినంగా స్పందించారు. "రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినందుకా సంబరాలు? రైతు భరోసా మూడు విడతలు వాయిదా వేసినందుకా సంబరాలు?" అని ప్రశ్నించారు. రైతులు అంటే కేవలం కొన్ని రాజకీయ నేతల కుటుంబాలేనా అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు నమ్మి గెలిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆంధ్ర ప్రయోజనాలను కాపాడేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# సంక్షేమ కార్యక్రమాలకు రూ.95,351 కోట్లు ఖర్చు

- 70 లక్షల మంది రైతులకు 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు
- రైతులకు మద్దతు ధర ఇచ్చింది కాంగ్రెస్ అన్న భట్టి
- కాంగ్రెస్ అంటే వ్యవసాయమని డిప్యూటీ సీఎం వ్యాఖ్య
- రైతు భరోసా విజయోత్సవ సభలో ప్రసంగించిన భట్టి

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**



దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు, ఈరోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 70 లక్షల మంది రైతులకు తొమ్మిది రోజుల్లో రూ. తొమ్మిది వేల కోట్లు వారి ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. రైతు భరోసా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన మహోను భావుడు రాజీవ్ గాంధీ అన్నారు.

వ్యవసాయం అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటే వ్యవసాయమని తెలిపారు. రైతులకు మద్దతు ధర ఇచ్చింది కాంగ్రెస్, రైతులకు నిధులు ఇవ్వాలని చెప్పింది కాంగ్రెస్... దేశంలో గ్రీన్ రెవల్యూషన్ తెచ్చింది కాంగ్రెస్ అని చెప్పారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని.. భూమి లేని నిరుపేద కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పామన్నారు. రైతులకోసం బీఆర్ఎస్ ఏమీ చేయలేదని.. రైతులకు ఇవ్వాల్సిన అన్నింటినీ బంద్ చేసిందని విమర్శించారు. రైతు బంధు పేరుతో అరకొర నిధులు వేశారని ఆరోపించారు. చెప్పిన మాట ప్రకారం తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని రైతులు ఆశీర్వదించాలని కోరారు.

అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. "సంక్షోభం నుంచి సంక్షేమం వైపు వెళ్తున్నాము. ఇతర రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. రాజీవ్ గాంధీ సూచనల మేరకు ముందుకు వెళ్తున్నాము. కొంతమంది కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు. 25 లక్షల మందికి రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు ఇతర పార్టీలకు లేదు. నాడు మన్మోహన్ సింగ్ చేశారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం చేసింది. అప్పటి ప్రభుత్వాలు నెలల తరబడి రైతుబంధు అన్నారు. పూర్తిగా కూడా చేయలేదు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా వేశాము. కష్టాలు, ఇబ్బందులు ఉన్నా నిధులు విడుదల చేశాం. పాత పథకాలు ఏవీ తీసివేయలేదు. గ్రామీణ తెలంగాణ మా గుండెల్లో ఉంటుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా లక్ష కోట్లు రైతులకు ఖర్చు చేశాం. మాకు ప్రజలు ఐదు సంవత్సరాలు ప్రజలు సమయం ఇచ్చారు. మేము ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చి ప్రజల ముందుకు వెళతాం." అని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్ చెరువుల పరిరక్షణ: ప్రజలకు హైడ్రా విజ్ఞప్తి

- హైదరాబాద్‌లో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు హైడ్రా చర్యలు
- మొదటి దశలో ఆరు చెరువుల అభివృద్ధి పనులు
- చెరువులు, నాలాల కబ్జాలపై ప్రజలు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి
- ఫొటోలు, లొకేషన్‌తో 8712406899 వాట్సాప్ నంబర్‌కు వివరాలు పంపొచ్చు
- సోషల్ మీడియా, కమిషనర్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశం

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలో వరద ముప్పును తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా హైడ్రా కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నగరంలోని చారిత్రక గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు నడుం బిగించింది. వర్షాకాలంలో నీరు రోడ్లు, నివాస ప్రాంతాలను ముంచెత్తకుండా నేరుగా చెరువుల్లోకి చేరేలా చూడటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. తొలి విడతగా ఆరు చెరువులను పునరుద్ధరించే పనులను హైడ్రా ప్రారంభించింది.

చెరువులు, నాలాల పరిరక్షణ అత్యంత ఆవశ్యకమని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని హైడ్రా స్పష్టం చేసింది. దురదృష్టవశాత్తూ అనేక చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, దీనివల్ల నగరంలో వరద సమస్య తీవ్రమవుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఆక్రమణలను అరికట్టేందుకు నగర పౌరుల సహకారం కూడా ఎంతో కీలకమని హైడ్రా అభిప్రాయపడింది.

ఈ నేపథ్యంలో, ప్రజలు తమ పరిసరాల్లో చెరువులు, నాలాలు కబ్జాకు గురవుతున్నట్లు గమనిస్తే వెంటనే సమాచారం అందించాలని హైడ్రా విజ్ఞప్తి చేసింది. ఇందుకుగాను ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 8712406899 ను కేటాయించింది. కబ్జాకు సంబంధించిన ఫొటోలు,



వీడియోలతో పాటు, ఆ ప్రాంతాన్ని స్పష్టంగా తెలియజేసే లొకేషన్‌ను కూడా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపించాలని సూచించింది.

ఇవే కాకుండా 'కమిషనర్ హైడ్రా' పేరిట ఉన్న అధికారిక ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఖాతాల ద్వారా కూడా ప్రజలు సమాచారాన్ని చేరవేయవచ్చని హైడ్రా తెలిపింది. అత్యవసరమైతే, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు నేరుగా 7207923085 నంబర్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రజల భాగస్వామ్యంతోనే చెరువుల పరిరక్షణ సాధ్యమవుతుందని, నగరాన్ని వరదల నుంచి కాపాడుకోవచ్చని హైడ్రా ఆశాభావం వ్యక్తం చేసింది.

# తొలి టెస్టులో భారత్ ఓటమి... ఇంగ్లాండ్ విక్టరీ

- ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో 5 వికెట్ల తేడాతో ఓడిన భారత్‌కు ఓటమి
- 371 రన్స్ టార్గెట్ చేజింగ్ చేసిన ఇంగ్లాండ్
- రెండో ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్ (149) అద్భుత శతకం
- రాహుల్ (137), పంత్ (118) సెంచరీలు వృథా
- సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి ఇంగ్లాండ్ జట్టు





**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టుకు తొలి టెస్టులోనే నిరాశ ఎదురైంది. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరిగిన ఉత్కంఠభరితమైన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టు 5 వికెట్ల తేడాతో భారత్‌పై విజయం సాధించింది. టీమిండియా నిర్దేశించిన 371 పరుగుల విజయలక్ష్యాన్ని ఇంగ్లాండ్ 82 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్ 10 ఆధిక్యంలో నిలిచింది. భారత బ్యాటర్లు రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలతో రాణించినప్పటికీ, బౌలర్ల వైఫల్యం జట్టు ఓటమికి దారితీసింది.

**ఇంగ్లాండ్ అద్భుత చేజింగ్**

371 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లాండ్ జట్టుకు ఓపెనర్లు జాక్ క్రాలీ (65 పరుగులు, 126 బంతుల్లో 7 ఫోర్లు), బెన్ డకెట్ 188 పరుగుల భాగస్వామ్యంతో శుభారంభం అందించారు. ముఖ్యంగా బెన్ డకెట్ చెలరేగి ఆడాడు. కేవలం 170 బంతుల్లోనే 21 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 149 పరుగులు చేసి ఇంగ్లాండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. క్రాలీ అవుటైన తర్వాత వచ్చిన ఓలీ పోప్ (8) త్వరగానే వెనుదిరిగినప్పటికీ, డకెట్ తన జోరు కొనసాగించాడు. ఈ దశలో డకెట్, హ్యారీ బ్రూక్ (0) వెంటవెంటనే అవుటవ్వడం కాస్త ఆందోళన కలిగించింది. అయితే, కెప్టెన్ బెన్ స్టోక్స్ (33 పరుగులు, 51 బంతుల్లో 4 ఫోర్లు) తో కలిసి జో రూట్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. స్టోక్స్ అవుటైన తర్వాత, జో రూట్ (53 నాటౌట్, 84 బంతుల్లో 6 ఫోర్లు), వికెట్ కీపర్ జామీ స్మిత్ (44 నాటౌట్, 55 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు) అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పి మరో వికెట్ పడకుండా జట్టును విజయతీరాలకు చేర్చారు..

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 113 ఓవర్లలో 471 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఇంగ్లాండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 100.4 ఓవర్లలో 465 పరుగులకు ఆలౌటైంది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా 364 పరుగులకు ఆలౌట్ అయింది.

మొత్తంగా, లీడ్స్ టెస్టు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఇరు జట్ల బ్యాటర్లు పరుగుల వరద పారించగా, బౌలర్లు కూడా కీలక సమయాల్లో వికెట్లు తీసి ఆకట్టుకున్నారు.

## ORR పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు!

**సిద్దిపేట పవర్, సరూర్నగర్, (జూన్ 24):**



రంగారెడ్డి జిల్లాలో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలోని 9 మండలాల రైతులకు రైతు భరోసా నిధులు అందించాలన్న డిమాండ్‌కు తగిన న్యాయం లభించింది. మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నేతృత్వంలో రైతులతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో, ఊరూరా రైతుల ఉద్యమాలపట్ల సానుకూలంగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వం, ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకూ రైతు భరోసా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. "ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు కావడం ఎంతో హర్షకరమైన విషయం. ఇది రైతుల పోరాటానికి న్యాయం జరిగిన సంకేతం" అని పేర్కొన్నారు.



## ఐఏఎస్ ఆమ్రపాలికి క్యాట్‌లో ఊరట.. ఏపీ నుంచి మళ్లీ తెలంగాణకు కేటాయింపు

- తిరిగి తెలంగాణ రాష్ట్రానికే కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు
- నాలుగు నెలల క్రితం డీఓపీటీ ఉత్తర్వులతో ఏపీకి బదిలీ
- తనను తెలంగాణకే కేటాయించాలని క్యాట్‌లో పిటిషన్

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆమెను ఆంధ్రప్రదేశ్ కేడర్ నుండి తిరిగి తెలంగాణ కేడర్‌కు కేటాయిస్తూ క్యాట్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామంతో ఆమె త్వరలోనే తెలంగాణ ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీఓపీటీ) జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆమ్రపాలి దాదాపు నాలుగు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు వెళ్లారు. అయితే, దీనిని సవాల్ చేస్తూ, తనను తెలంగాణకు కేటాయించాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించారు. ఆమె పిటిషన్‌పై విచారణ జరిపిన క్యాట్, ఇరుపక్షాల వాదనలు విన్నది. అనంతరం, ఆమ్రపాలి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటూ ఆమెకు అనుకూలంగా తీర్పు వెలువరించింది.

## హైదరాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక పురస్కారం

- ఢిల్లీలో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి అవార్డు
- సంస్కరణలు, ప్రజా సేవలో నిబద్ధతకు ఈ గుర్తింపు
- 2024-25 సంవత్సరానికి గాను హైదరాబాద్ ఆర్పీవోకు పురస్కారం
- పాస్‌పోర్టు వెరిఫికేషన్‌లో తెలంగాణ పోలీసులకూ ఉత్తమ సేవల అవార్డు
- కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి చేతుల మీదుగా అవార్డుల ప్రదానం
- 13వ పాస్‌పోర్టు సేవా దివస్ సందర్భంగా ఈ కార్యక్రమం

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం (ఆర్పీవో) తన ఘనతల పరంపరకు మరో కలికితురాయిని జత చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారుల సమావేశం2025లో, 202425 సంవత్సరానికి గాను 'సంస్కరణలు, ప్రజా సేవపట్ల నిబద్ధత' విభాగంలో హైదరాబాద్ ఆర్పీవో ప్రతిష్ఠాత్మక అవార్డును గెలుచుకుంది. ఇదే వేదికపై, పాస్‌పోర్టు వెరిఫికేషన్ ప్రక్రియలో ఉత్తమ సేవలు అందించినందుకు తెలంగాణ పోలీసు విభాగానికి కూడా పురస్కారం లభించింది.

మంగళవారం జరిగిన 13వ పాస్‌పోర్టు సేవా దివస్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గెరిటా ఈ అవార్డులను ప్రదానం చేశారు. హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ, హైదరాబాద్ ఆర్పీవో తరపున ఈ పురస్కారాన్ని స్వీకరించారు. నిరంతర సంస్కరణలు చేపడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో హైదరాబాద్ కార్యాలయం కనబరిచిన నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

అదేవిధంగా, పాస్‌పోర్టు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించినందుకు తెలంగాణ పోలీసు విభాగాన్ని కూడా కేంద్రం ప్రశంసలతో పాటు అవార్డుతో సత్కరించింది. తెలంగాణ పోలీసుల పక్షాన రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం డీజీ బత్తుల శివధర్‌రెడ్డి ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ గుర్తింపు, రాష్ట్ర పోలీసుల సేవా నిరతికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పౌర సేవలను మెరుగుపరచడంలో వారి కృషికి దక్కిన గౌరవంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమం ఢిల్లీలో జరుగుతున్న ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారుల వార్షిక సమావేశం2025లో భాగంగా జరిగింది.

## పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్‌పై విచారణ ముగించిన హైకోర్టు

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**



క్వారీ యజమానిని బెదిరించిన కేసులో భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగించింది. వరంగల్ కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది రమణారావు కోర్టుకు వివరించారు. సుబేదారీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈ నెల 16న కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 17న విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను ఇవాళ్టికి (మంగళవారం)వాయిదా వేసింది. ఆ లోపే 21న కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. వరంగల్ జిల్లా కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది. బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగించింది.